


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

సోమవారం 19 ఫిబ్రవరి 2024 | పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం

ప్రజాజ్యోతి

తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మీడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటీ, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా, సెల్: 9059330305


# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- పాత పెన్షన్ అమలు చెయ్యాలి
- 317 జీవో రద్దు చెయ్యాలి
- 20% మధ్యంతర భృతి ప్రకటించాలి

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18:

, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, నాంపల్లి, హైదరాబాద్ లో "తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్" (TEA) ఆధ్వర్యంలో "ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కాన్ఫిడరేషన్" (AISGEC) నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరయి, ప్రతి రాష్ట్రంలో రాష్ట్ర ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులు పరిష్కరించే దిశగా చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగానే తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2024 డైరీ



ఆవిష్కరణ జరిగింది మరియు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గాన్ని ప్రకటించారు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున ఉద్యోగులు వివిధ జిల్లాల నుంచి తరలివచ్చారు ఈ సందర్భంగా గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్కు అధ్యక్షుడిగా సేవలందించిన శ్రీ చిల్లగాని సంపత్ కుమార్ స్వామిని మరియు పూర్వ కోశాధికారి గడ్డం బాలస్వామి గారిని ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సంపత్ కుమార్ స్వామి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై సంఘం ఇంతకుముందు వలెనే రాజీ లేకుండా పోరాడాలని ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు CPS సమస్యను 317 జీవో సమస్యను మరియు ఇతర విషయాలపై పోరాడాలని

మిగతా2లో..



# బిజెపి జాతీయ కౌన్సిల్ మీటింగ్‌లో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18:

డిల్లీ లో జరుగుతున్నా బిజెపి జాతీయ కౌన్సిల్ రెండో రోజు సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ గారు, నరేంద్రమోడీ, అమిత్ షా గారు పాల్గొనడం జరిగింది రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఉద్దేశిస్తూ 370 నెంబర్ కాదని సెంటిమెంట్ అని, శ్యామ ప్రసాద్ ముఖర్జీ నివాళుగా 370 సీట్స్ సాధించాలని,ఆర్టికల్ 370 రద్దు కోసం అయన జీవితాన్నే త్యాగం చేసారని, వచ్చే వందరోజులు పోలింగ్ బూత్ పైన కార్యకర్తలు దృష్టి పెట్టాలని, ప్రతి బూత్ నుండి గతంలో కంటే 370 ఓట్లు ఎక్కువ వచ్చేల పనిచేయాలని, బిజెపి జాతీయ సమావేశంలో పార్టీ శ్రేణులకు మోడీ గారు పిలుపునివ్వడం జరిగిందని తెలియజేసారు, మోడీ సర్కార్ హాట్రిక్ పక్క అని నడ్డ గారు ధీమా వ్యక్తం చేయడం జరిగిందన్నారు, ఇందూర్ నుండి ప్రతినిధులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు వారితో అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్
- ఎమ్మెల్సీకి బీసీ నాయకుల సన్మానం



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18:

కామారెడ్డి బీసీ డిక్లరేషన్, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కుల గణన తీర్మానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగిందని, బీసీల సంక్షేమానికి, అభివృద్ధికి, పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళీ అధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను జిల్లా కేంద్రంలోని అయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ...కుల గణన ఆమోదం సంతోషకరమని, ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం లో పాలుపంచుకోవడాన్ని

మిగతా2లో..

# ఓటుతో వ్యవస్థను మార్చే వేగుచుక్క అని చాటిచెప్పిన చిత్రం

స్వేరోస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలిగోట్ సాయి. .

ఆదివారం నిజామాబాదులో ప్రవీణ్ ఐపిఎస్ చిత్రం తిలకించిన స్వేరోస్ నాయకులు.

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18:

నేటి కాలంలో ఓటును నోటుతో కొందామని భావించే ప్రజాప్రతినిధులకు కనువిప్పు కలిగించే చిత్రం ప్రవీణ్ ఐపిఎస్. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జీవిత కథ ఆధారంగా రూపొందించిన ఈ చిత్రం నేటి వ్యవస్థ పట్ల ఆలోచింపజేస్తుంది. చిన్నప్పుడు తన స్వగ్రామం అచ్చంపేటలో ఎన్నో అవమానాలు భరించి చదువుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన గ్రామంలో దళితులు పడ్డ వివక్షను కళ్లారా చూసి మదనపడ్డారు. పాఠశాలలో, కళాశాలలో తాను అనుభవించిన వివక్ష ఎదుర్కొనలేక స్వగ్రామానికి తిరిగి రావడంతో ఆయన తల్లి తీవ్రంగా మందలిస్తుంది. ఆనాడు అంబేద్కర్ కూడా చదువుకునే రోజుల్లో నీలాగే ఎంతో వివక్షను అనుభవించి



మిగతా2లో..

# జిల్లాస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సత్యశోధక్ విద్యార్థుల విజయభేరి

- అభినందించిన జిల్లా విద్యాధికారి జి. దుర్గా ప్రసాద్ మరియు ట్రస్మా ప్రముఖులు

సిరికొండ, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్



విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ ల్యాబ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సత్యశోధక్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని,ఇందుకుగాను నిజామాబాదు

మిగతా2లో..

## బీసీల సంక్షేమానికి కృషి

(మొదటిపేజీ తరువాయి..)
జీవితంలో మర్చిపోలేనన్నారు. బీసీ ప్రజాప్రతినిధుల కృషి అమోఘమని కొనియాడారు. కుల గణనతో మెజార్టీ వర్గాలైన బీసీలకు సముచిత స్థానాలు దక్కుతాయని, అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని వివరించారు. కుల గణన పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం సకల ఏర్పాట్లు చేసిందని హామీ ఇచ్చారు. బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని, సమస్యల సాధనలో రాజీపడే ప్రసక్తేలేదని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, మురళీ, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్ లు మాట్లాడుతూ.... నిజామాబాద్ బీసీ ముద్దు బిడ్డ మహేష్ కుమార్ గౌడ్ కు ఎమ్మెల్సీ రావడం సంతోషకరమన్నారు. కరడుగట్టిన కాంగ్రెస్ వాది అయిన మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల కలయిన కుల గణన ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ మధు గౌడ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు స్వప్న అధ్వర్యంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్, నగర కార్యదర్శి కస్తూరి కృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో సత్యశోధక్ విద్యార్థుల విజయభేరి

(మొదటిపేజీ తరువాయి..)
జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవనంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు జిల్లా విద్యాధికారి జి. దుర్గా ప్రసాద్, ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా అధ్యక్షులు యస్. జయసింహాగౌడ్ లు ప్రత్యేక బహుమతులు అందించి అభినందించారు. అబాకస్ వివిధ విభాగాలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. శివాని, యస్. కార్తీక, కె.అనన్య పాటిల్, వి. సాధ్వి లు ఛాంపియన్ షిప్ , వేదిక్ మ్యాథ్స్ వివిధ విభాగాలలో పి. యశ్వంత్, వి. వైశ్విక, పి. నవ్యశ్రీ లు ఛాంపియన్ షిప్ సాధించారు. వీరితో పాటు జి. శ్రీశాంత్, యస్. అవంతిక, కె నిత్యశ్రీ, హంజాల, వై.సంకేత్, టి. దీక్షిత లు ప్రోత్సాహక బహుమతులు పొందినారు. జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులనుద్దేశించి జిల్లా విద్యాధికారి జి. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.... లక్ష్యం, పట్టుదల, నిరంతర సాధన పోటీ పరీక్షలలో విద్యార్థులను విజయం సాధించేలా చేస్తుందన్నారు. విద్యార్థులలో గణితం పట్ల ఉన్న భయం తొలిగిపోయి, సృజనాత్మకత, జ్ఞాపకశక్తి మెరుగు పడుటకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్ శిక్షణ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారులు ఎం. మోహన్, నగర అధ్యక్షులు నాగరాజు, విశ్వం ఎడ్యుటెక్ ప్రతినిధులు మారుతి, వినాయక్, శివ పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, సతీష్, పూజిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి, 18
నిజాంబాద్ నగరంలోని వినాయక నగర్ న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్ష పదవికి ఎన్సిపి రాష్ట్ర అధ్యక్షులు, కాలనీవాసి అయినా సునీల్ జాదవ్ నామినేషన్ దాఖలు చేశారు కాలనీ సమస్యలు, పరిష్కరించి అభివృద్ధికై సహకరిస్తానని తనను మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులను పేరుపేరునా అభ్యర్థించారు ఈ నామినేషన్ కార్యక్రమంలో సునీల్, దేవి సింగ్ పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

(మొదటిపేజీ తరువాయి..)
అన్నారు మరియు నూతనంగా ఎన్నికైన సంఘం కార్యవర్గాన్ని అభినందించారు తర్వాత నూతన కార్యవర్గాన్ని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ జి నిర్మల మాట్లాడుతూ సంపత్ కుమార్ స్వామి గారికి ధన్యవాదాలు తెలిపారు సంఘం తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని కార్యవర్గంలోని అందరి సభ్యుల అండదండలతో ఉద్యోగుల సహకారంతో ముందుకు వెళ్తానని చెప్పారు. గత ప్రభుత్వం ప్రకటించిన అవమానకరమైన 5% IR 20 శాతానికి పెంచాలని, పాత పెన్షన్ వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. పూర్తిస్థాయిలో ఈ EHS హెల్త్ కార్డులను అన్ని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో పనిచేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తర్వాత రాష్ట్ర సెక్రటరీ జనరల్ యాకుబ్ పాషా సంపత్ కుమార్ స్వామి గారికి ధన్యవాదాలు తెలుపుతూ తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యల విషయంలోనూ ప్రభుత్వం సత్వర నిర్ణయం ప్రకటించాలని కోరారు. ఈ విషయంలో ఉద్యోగులందరూ సంఘంతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కోశాధికారి శ్రీ జి ఆనందం గారు తన బాధ్యతలకు న్యాయం చేస్తానని అన్నారు. తర్వాత జనరల్ సెక్రెటరీ శ్రీ జాజుల రంజిత్ మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ చైర్మన్ సంపత్ కుమార్ స్వామి, వైస్ చైర్మన్ గద్దం బాలస్వామి, నూతన ప్రెసిడెంట్ డాక్టర్ జి నిర్మల, స్టేట్ సెక్రటరీ జనరల్ సెక్రెటరీ యాకుబ్ పాషా, జాజుల రంజిత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంకే రాజు, H&T ఫోరం అధ్యక్షుడు శ్రీ తత్వానంద చారి, రాథోడ్ సుజాత, హతీరం నాయక్, Mరామచంద్రం మరియు వివిధ జిల్లాల అధ్యక్షులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటుతో వ్యవస్థను మార్చే వేగుచుక్క అని చాటిచెప్పిన చిత్రం

(మొదటిపేజీ తరువాయి..)
వివక్షను తట్టుకొని చదువును పూర్తి చేసి గొప్ప మేధావిగా ఎదిగారని , ఆయన పడ్డ కష్టాల ముందు మనము ఏ పాటికి సరిపోమని ఆమె హితబోధ చేస్తుంది. ప్రపంచ మేధావిగా ఎదిగిన సారాంశాన్ని ఆయనకు వివరించి చెప్పడంతో అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన తిరిగి పట్టణంలో చదువుకోడానికి సిద్ధమయ్యారు. అలా చదివి కళాశాలలో గోల్డ్ మెడల్ సాధించడం, ప్రొఫెసర్ల సహకారంతో సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి ఐపీఎస్ సాధించడం జరుగుతుంది. ఆయన ఐపీఎస్ గా తన ఉద్యోగ కాలంలో సమాజ మార్పు కోసం నక్సలిజాన్ని రూపుమాపడానికి తుపాకులకు భయపడకుండా తన ప్రాణాలను పణంగా పెట్టి చేసిన ప్రయత్నాలు కళ్ళకు కట్టినట్లు చూపారు. అనంతరం హార్వర్డ్ యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించి తిరిగి వచ్చి గురుకుల కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నడుం బిగించారు. ఈ క్రమంలో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని స్వయంగా చూసి గురుకుల విద్యాలయాల రూపురేఖలను, విద్య వ్యవస్థను సమూలంగా మార్పులు చేశారు. ఇలా గురుకుల విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయాలనే క్రమంలో ప్రభుత్వం గురుకుల విద్యాలయాలకు నిధులు మంజూరు చేయక ఆయనను ఇబ్బందులకు గురిచేస్తుంది. పేద ప్రజలకు, పేద విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలనే తాపత్రయంతో కృషి చేస్తున్న ఆయన స్వేరోస్ నెట్వర్క్ ను ఏర్పాటు చేసి పూర్వ విద్యార్థుల సహకారంతో పేద విద్యార్థులను ఆదుకునే ప్రయత్నం చేసి సఫలమవుతారు. అయినా కూడా ప్రభుత్వం నిధులు మంజూరి చేయక ఆయనను ఇబ్బందులకు గురి చేయడంతో ప్రభుత్వ తీరుతో విసిగిపోతారు. అలాగే ప్రజలు వారి అవసరాల కోసం మంత్రుల వద్దకు వచ్చినప్పుడు పేదల పట్ల మంత్రులు చూపే వివక్ష, బానిసతత్వం ఇవన్నీ ఆయనను కలిచి వేస్తాయి. ఈ క్రమంలో ఆయన పేదలను మార్చే ఆయుధం ఓటు మాత్రమేనని భావించి దానికోసం రాజకీయ రంగంలో ప్రవేశిస్తేనే పేదలకు ఎన్నో సేవలు అందించి ఆదుకోవచ్చని తన కుటుంబ సభ్యులతో చర్చించి ఉద్యోగానికి రాజీనామా చేస్తారు. అలా బహుజన సమాజ్ పార్టీలో చేరుతారు. దాంతో రాజకీయ నాయకులలో ఆందోళన మొదలవుతుంది. ఒక చిన్న ఉద్యోగిగా మనల్ని పట్టించుకోకుండా గడగడలాడించాడని, ఇప్పుడు మనకు సమానంగా రాజకీయాల్లో ఎలా వస్తాడని అతని ఎలాగైనా అణిచివేయాలని గుండాలను ఉసిగొలుపుతారు. అయినా కూడా బెదరక ముందుకు సాగుతాడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఈ క్రమంలో రాజకీయ నాయకుల బెదిరింపులు చేసిన ఘటనపై విలేకరుల సమావేశంలో ప్రజలంతా చూసేలా నేటి వ్యవస్థ తీరుపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రజలకు వివరిస్తారు. అలా అది కూడా ప్రసారం కాకుండా మంత్రులు వారి పలుకుబడిన ఉపయోగించి ప్రసారాల నిలిపివేస్తారు. ఇలా చేసిన క్రమంలో ఓ యువతి తన సెల్ఫోన్ ద్వారా సోషల్ మీడియాలో లైవ్ ప్రచారం నిర్వహించి రాజకీయ నాయకుల గుండెల్లో దడ పుట్టించే సీన్ ప్రేక్షకులను ఉత్తేజపరిచింది. రాజకీయాలలో మనకు దీటుగా ఆయన నిలబెడితే మనకు పుట్టగతులు ఉండవని, రాజకీయ నాయకుల్లో, మంత్రులలో చర్చ మొదలవుతుంది .ఇలా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జీవిత కథతో రూపొందించిన ఈ చిత్రం ప్రేక్షకుడిని ఆలోచింప చేస్తుంది. నేటి వ్యవస్థపై చైతన్యం కలిగించేలా దర్శకుడు రూపొందించడం అభినందనీయం. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ చూసి ఆదరించాలని, నేటి రాజకీయ వ్యవస్థపై ప్రతి ఒక్కరూ నిలదీసే చైతన్యం కావాలని స్వేరోస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కలిగొట్ సాయి పేర్కొన్నారు. చిత్రాన్ని తిలకించిన వారిలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సింగడి పాండు, సేఫ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు లింబారి లక్ష్మణ్, బామ్ సేఫ్ నాయకులు,నరేందర్, క్యాకయ్య ,సాయిలు ఉన్నారు. స్వేరో నాయకులు శ్రీనివాస్ ,బాబురావు,సతీష్,ం పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు ,వెయ్యి బీడీలకు,11-30,పై,లు,పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలి

### యస్,సిద్ధిరాములు, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ,

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి, 18
నిజామాబాదు జిల్లా కేంద్రం ఉన్న తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ రాష్ట్ర కార్యాలయం లో రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్ధిరాములు,విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీడీ కార్మికులందరికీ పెరిగిన కరువు భత్యం (వీడీఏ),తేదీ-1-4-2024,నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు కరువు భత్యం (వీడీఏ) పెరిగిందన్నారు. ,2023 ,జనవరి, నుండి, 2023,డిసెంబర్ వరకు,ప్రభుత్వం పెంచే నిత్యవసర ధరలకు అనుకులంగా,వినిమయ ధరల సూచి 1696 నుండి1809 పాయింట్లకి పెరిగిందని తెలిపారు. అంటే 113 పాయింట్లు పెరిగాయని,1994 అగ్రిమెంట్ ప్రకారం పాయింటుకు 10 పైసల చొప్పున, 11 రూపాయల 30 పైసలు ,వెయ్యి బీడీలకు,పెరిగిందని తెలిపారు. ఈ పెరిగిన, కరువు భత్యం 2024 ఏప్రిల్ 01 నుండి అమలులోకి వస్తుందని తెలిపారు. బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు కరువు భత్యం(విడిఏ) 11.30 పైసలు గాను పెరిగి 245 రూపాయల 08 పైసలు అవుతుందన్నారు. అదికూడా 2024 ఏప్రిల్ 01 నుండి అమలు చేయాలని తెలిపారు. నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ సార్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నీవాల,




గంపవాల, వాచ్ మెన్ లకు నెలకు 339 రూపాయల చొప్పున పెంచి 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ ప్యాకర్లకు ఒక్కరోజు పనికి 11 రూపాయల 30 పైసలు చొప్పున వివిధ రకాల సమాన బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగుకు కరువు భత్యం ఎంత అనేది నిర్ణయించబడుతుందని తెలియజేశారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని 8 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కాబట్టి పెరిగిన కరువు భత్యం అమలు చేయించుటకు పోరాడాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ రాష్ట్ర కమిటీ బీడీ కార్మికులందరికీ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం నిజామాబాదు జిల్లా కార్యదర్శి, సైయ్యద్, బిఎల్ టీయూ, జిల్లా కార్యదర్శి, మేకల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న డిడి ఎన్ ఎస్ అర్చకులు చలో సెక్రటేరియట్

**కోటగిరి, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి,**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దూప దీప నైవేద్యం అర్చకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దేవాదాయ శాఖ మాత్యులు వారికి ఈనెల 22న కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఎలాంటి ఆదాయం లేని ఆదరణ లేని దేవాలయాలకు ఇచ్చా దూప దీప నైవేద్యం జరగాలని ప్రారంభించారు ఇట్టి పథకం గత 14 సంవత్సరాలు నుండి సామాన్యమైన గౌరవ వేతనంతో అర్చకులు పూజలు నిర్వహిస్తున్నారు తెలంగాణ రాష్ట్రం సాధించిన అనంతరం ధూప దీపాలుగా విస్తరించి నేడు ఈ పథకమును తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6, 500 దేవాలయాలకు విస్తరించడం జరిగింది ఈ పథకంలో ఉన్న అర్చకులు గౌరవ వేతనం 10,000 వేల లో 4,000 వేల రూపాయలు ధూప దీప నైవేద్యం ఖర్చులకు 6,000 రూపాయలు అర్చకులకు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుచున్నది ఇట్టి వేతనముతో అర్చకుల కుటుంబాలు జీవనం సాగించడం కష్టతరంగా ఉందని వారు అన్నారు ఈ తరుణంలో డిడిఎన్ఎస్ అర్చకుల సామాన్య కోరికలు సాధించుట కొరకు అర్చకులు అందరూ కలిసి ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ కలిసి వినపత్రం అందజేయడం జరుగుతుందన్నారు ఎజెండాలలో డిడిఎన్ఎస్ అర్చకుల కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని కొత్తగా నియమితులైన డి డి ఎన్ ఎస్ అర్చకుల 7 నెలల వేతనాలు గతంలో నియామకమైన అర్చకుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ ధూప దీప నైవేద్యం అర్చకుల సంఘం తెలిపారు.

## మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా పాస్టర్ T. ప్రవీణ్ కుమార్ ఎన్నిక.



**(ప్రజా జ్యోతి నందిపేట్)**
నందిపేట్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆంధ్రనగర్ లోని కరుణామయ చర్చిలో ఆదివారం ఎన్నుకొన్నారు... పాస్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షునిగా పాస్టర్ T. ప్రవీణ్ కుమార్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... ఉపాధ్యక్షులుగా పాస్టర్ ప్రశాంత్ రాజ్, కార్యదర్శి గా పాస్టర్ శౌరిబాబు, సంయుక్త కార్యదర్శి గా రెవరెండ్ B. కృపాకర్, కోశాధికారిగా పాస్టర్ రవి విల్సన్, అసోసియేట్ కార్యదర్శి గా S.సాగర్, ముఖ్య సలహాదారులుగా పాస్టర్ సల్మాన్ జాషువా, పాస్టర్ K. పీటర్ ఎన్నుకోబడ్డారు.

## ఇస్లాం ఆవశ్యకతను పిల్లలకు చిన్నతనంలోనే అవగాహన కల్పించాలి...



రుద్రూర్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) : ఇస్లాం ఆవశ్యకతను పిల్లలకు చిన్నతనంలోనే అవగాహన కల్పించాలని మజీద్ సదర్ మమ్మద్ ఇమ్రాన్ ఖాద్రి అన్నారు. ఆదిమైనార్టీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ వద్ద రుద్రూర్ మండల కేంద్రంలో ఉన్న మూడు మజీద్ లలో ఉన్న సుమారు 200 మంది బాలబాలికలకు నాత్, తక్రిర్ లపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఇమ్రాన్ ఖాద్రి మాట్లాడుతూ.. ఇస్లాం ఆవశ్యకతను పిల్లలకు చిన్నతనంలోనే అవగాహన కల్పించినట్లయితే వారిలో ప్రేమ, కరుణ, దయలతో జీవనం సాగిస్తారని తద్వారా ప్రపంచ శాంతి నెలకొంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షర్ఫుద్దీన్, తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముల్తాని, డివిజన్ స్పోక్ పర్సన్ ఇర్ఫాన్,అక్బర్ నగర్ మజీద్ సదర్ షేక్ మోహమ్మద్,అబ్దుల్ రహీం, ఇమామ్ ముఫ్తీ నవీద్ రజా,ముఫ్తీ రషీద్ రజా, మౌలానా ఖమురు ద్దిన్ రాజ్వి, హైమద్ రజా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా నిరుపేద కుటుంబానికి చేయూత.

**బోధన్ 18ఫిబ్రవరి (ప్రజా జ్యోతి:)..**
మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ



సీనియర్ నాయకులు,చిట్టెపు కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ సాయి పటేల్ ఆదివారం ఒక నిరుపేద కుటుంబానికి చేయూతనందించి దాతృత్వాన్ని చాటారు.ఆదివారం బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాను అందజే శారు. నిరుపేద కుటుంబాలకు సహాయమందిం చడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు.మాజీ సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు.నిరుపేద కుటుంబాలు సీఎం కేసీఆర్ కు ఎల్లవేళలా అండగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులుతదితరులు ఉన్నారు.

## పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలుకై పోరాడండి. - ఐఎఫ్టీ పిలుపు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18:**
పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు కోసం పోరాడాలని పిలుపునిస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) నాయకులు శ్రామిక భవన్, కోటగల్లి లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మికులకు కరువు భత్యం (వీడీఏ) పెరిగిందన్నారు. వినిమయ ధరల సూచి 1696 నుండి1809 పాయింట్లకి పెరిగిందని తెలిపారు. అంటే 113 పాయింట్లు పెరిగాయని,1994 అగ్రిమెంట్ ప్రకారం పాయింటుకు 10 పైసల చొప్పున, 11 రూపాయల 30 పైసలు పెరిగిందని తెలిపారు. ఈ పెరుగుదల 2024 ఏప్రిల్ 01 నుండి అమలులోకి వస్తుందని తెలిపారు. బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు కరువు భత్యం(విడిఏ) 11.30 పైసలు గాను పెరిగి 245 రూపాయల 08 పైసలు అవుతుందన్నారు. అదికూడా 2024 ఏప్రిల్ 01 నుండి అమలు చేయాల్సి ఉందన్నారు. నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ స్టార్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నీవాల,




గంపవాల, వాచ్ మెన్ లకు నెలకు 339 రూపాయల చొప్పున పెంచి 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ ప్యాకర్లకు ఒక్కరోజు పనికి 11 రూపాయల 30 పైసలు చొప్పున వివిధ రకాల నమూన బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగుకు కరువు భత్యం ఎంత అనేది నిర్ణయించబడుతుందని తెలియజేశారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని 07 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కాబట్టి పెరిగిన కరువు భత్యం అమలు చేయించుటకు పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (IFTU) రాష్ట్ర కమిటీ బీడీ కార్మికులందరికీ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకన్న, జిల్లా నాయకులు బి.లింగం పాల్గొన్నారు.

## ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశాలకు కోటపాటికి ఆహ్వానం,

నిజామాబాదు అర్బన్. ప్రజాజ్యోతి ఫిబ్రవరి,18:
26 నుండి 29 వరకు U.A.E లోని అబుదాబిలో జరగనున్న 13.వ మంత్రుల స్థాయి సమావేశాలకు N.G.O కోటాలో ప్రవాస భారతీయుల హక్కులు మరియు సంక్షేమ వేదిక, అధ్యక్షులు కోటపాటి నర్సింహం



నాయుడు ప్రతినిధిగా పాల్గొని చర్చలలో భాగస్వామి కావాలని ఆహ్వానం పంపారు భారతదేశంతో సహా 164 సభ్య దేశాల వాణిజ్య మంత్రులు మరియు వివిధ రంగాల ఆర్థిక నిపుణులు ఈ సమావేశాలలో పాల్గొని 4 రోజులపాటు ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య సహకారం మరియు ఎదురయ్యే సమస్యలపై కూలంకశంగా చర్చించనున్నారు భారతదేశంలోని N.G.O లు మరియు రైతు సంఘాల ప్రతినిధులను కూడా ఆహ్వానించిన W.T.O , కోటపాటిని దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుని హోదా లో ఆహ్వానించడం విశేషం, తెలంగాణ నుండి కోటపాటితో పాటు కర్ణాటక నుండి K.Shantha kumar , కేరళ నుండి K.V.BiJU. లతో కలిసి ఈనెల 24వ తేదీన బయలుదేరి అబుదాబికి వెళ్తున్నారు. కోటపాటి నరసింహ నాయుడు గత మూడు శతాబ్దాలుగా స్వదేశీ ఆందోళన ఉద్యమకారుని హోదాలో ఈ ఆహ్వానం అందినది, W.T.O లాంటి సదస్సుకు తెలంగాణ నుండి ఒక్కరినే ఆర్మూర్ వాసిని ఎంచుకోవడం విశేషం. ప్రపంచ వాణిజ్య సంస్థలో అభివృద్ధి చెందుతున్న భారత్ చేరడం వలన మన దేశంలోని చిన్న పరిశ్రమలు, వ్యవసాయ ఉత్పత్తులు మరియు కుటీర పరిశ్రమలు దెబ్బతింటున్నాయి, W. T. O, వలన అభివృద్ధి చెందిన దేశాలకు అధిక ప్రయోజనం కలుగుతుంది కాబట్టి. W.T.O నుండి భారత్ వైదొలగాలని డిమాండ్ చేయబోతున్నారు.

## ఎదురుకొండ వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు

**సిరికొండ, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి శ్రీనివాస్**
మండలంలోని తూంపల్లి గ్రామ ఎదుర్కొండ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహిస్తారని గ్రామాభివృద్ధి కమిటీ మరియు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు కొత్త తిరుపతి దేవస్థానమైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే జాతర బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## హోమ్ గార్డ్ ను సన్మానించిన ఎస్సై



**సిరికొండ, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండలంలోని పోలీస్ స్టేషన్ లో హోమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న కె.గోపాల్ కు ఇటీవల ప్రభుత్వం పోలీస్ రిక్రూట్ మెంట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో అందులో సివిల్ కానిస్టేబుల్ గా ఉద్యోగం రావడంతో ఆదివారం అంబారిపేట శిక్షణ కేంద్రానికి వెళుతున్న సందర్భంలో స్థానిక ఎస్సై రమేష్,సిబ్బంది కలిసి ఘనంగా గోపాల్ ను సన్మానించారు.ఉన్నత శిఖరాలను చేరాలని కోరుకున్నారు.

## బైకు చెట్టుకు ఢీకొని ఒకరు మృతి



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18:**
వినాయక నగర్ కు చెందిన శ్రీ గడ్డం లింబాద్రి 40 అనే వ్యక్తి తన సొంత పనిమీద బైకుపై ముల్లంగి గ్రామానికి వచ్చి అందాజ మధ్యాహ్నం 3 గంటల సమయంలో తన ఇంటికి తిరిగి వెళ్తుండగా ముల్లంగి గ్రామ శివారులో తన బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మృతుని భార్య గడ్డం జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## అయోధ్యకు బయలుదేరిన ఇందూరు వాసులు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18:
ఇందూరు నుండి అయోధ్యకు భవ్యమైన బలరాముడు దర్శనానికి ఆర్ఎస్ఎస్ వివిధ క్షేత్రాల కు సంబంధించిన బాధ్యులు ఇందూర్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరడం జరిగినది జిల్లా సంయోజకులు సుదర్శన్ నగర సంఘచలక్ శ్రీనివాస్ జి వి హెచ్ పీ పూర్వ కార్యదర్శి వైట్ల సుబ్బారావు గారు కార్యాలయ కార్యదర్శి అబ్బన్న కల మధుసూదన్ సుమారు వందమంది పైగా వెళ్ళినారు.

